# <u>పత్రికా ప్రకటన</u>

**తేది: 16.08.2017**

## <u>ట్రాఫిక్ సిబ్బంది ఆద్వర్యంలో వాహనదారులకు సీట్ బెల్ట్‌పై అవగాహన</u>

ది.16.08.2017 తేదిన విజయవాడ నగర పోలీస్ కమీషనర్ శ్రీ డి.గౌతం సవాంగ్ ఐపిఎస్ గారి ఆదేశాల మేరకు డిప్యూటీ కమీషనర్ ఆఫ్ పోలీస్ ట్రాఫిక్ గారి ఆద్వర్యంలో విజయవాడ నగరంలోని వివిద కూడళ్ళనందు ట్రాఫిక్ పోలీసు అదికారులు ఈరోజు మద్యహాన్నం 12.00 గంలల నుండి 3.00 గంటల వరకు మరియు సాయంత్రం 04.00 గంటల నుండి 6.00 గంటలవరకు వాహనదారులకు సీట్ బెల్ట్ పై అవగాహన కల్పించిడంజరిగింది.

ఈ కార్యక్రమంలో భాగంగా విజయవాడ నగరంలోని 1) ఫుడ్ జంక్షన్, 2) మహానాడు, 3) రామవరప్పాడు, 4) సీతమ్మవారి పాదాలు, 5) పి.యస్.ఆర్. బోమ్మ, 6) వారధి, 7) ఆర్.టి.ఏ జంక్షన్ వద్ద మద్యహ్నాం 12.00 గంటల నుండి 3.00 గంటలవరకు మరియు 1) రమేష్ హాస్పిటల్ సెంటర్, 2) వి.ఆర్.సిద్ధార్ద కాలేజ్, 3) ఎనికేపాడు సెంటర్, 4) సీతన్నపేట గేట్, 5) చుట్టుగుంట సెంటర్ వద్ద మరియు సాయంత్రం 4.00 గంటల నుండి 6.00 గంటల వరకు ట్రాఫిక్ అధికారులు మరియు సిబ్బందితో వాహనదారులకు సీట్ బెల్ట్ పై అవగాహన కల్పించినారు.

ఇందులో భాగంగా వాహన దార్లను ఆపి సీట్ బెల్ట్ థరించాలి అని మర్యాదపూర్వకంగా, గులాబీ పుష్పా లను ఇచ్చి వారికి సీట్ బెల్ట్ యొక్క ఆవశ్యకతను తెలియజేసినారు. రోడ్డు ప్రమాదం జరిగినప్పుడు సీట్ బెల్ట్ దరించన యడల కలుగు పరిణామాను తెలుపుతూ సీట్ బెల్ట్ దరించుట వలను తమ ప్రాణాలు రక్షించు కోవచ్చుని మరియు రోడ్ నింబందనలను పాటించి తమ గమ్య స్థానానికి సురక్షితంగా చేరాలని తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఎ.డి.సి.పి శ్రీ టి.నాగరాజు గురు, ట్రాఫిక్-1 ఏ.సి.పి శ్రీ టి.మురళీకృష్ణ గారు, ట్రాఫిక్-2 ఏ.సి.పి శ్రీ డి.శ్రావణ్ కుమార్ గారు, ట్రాఫిక్-3 ఏ.సి.పి శ్రీ ఎమ్.వెంకటేశ్వర్లు గారు, మరియు ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్లు, ఎస్ఐలు, సిబ్బంది పాల్గొన్నారు.

-- xx --